క్లుప్తంగా

అన్నదానం పుణ్య కార్యం


అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: అన్నదానం మహా పుణ్యకార్యం అని హెల్పింగ్ టు వర్క్ ఫర్ పూర్ పీపుల్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సుబ్బరాయుడు, సాయికుమార్, బిల్లా రమణయాదవ్, తోట శివకుమార్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నగర శివారులోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణంలో శుక్రవారం అన్నదానం చేపట్టారు. పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ సంస్థ ఏర్పాటుచేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరరెడ్డి, మహేంద్రరెడ్డి, ఎ.రాజా, బాలాజీ, పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం సర్క్యులర్ సవరించాలి


మాట్లాడుతున్న రామ్మోహన్

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: స్త్రీ శక్తి పథకం అమల్లో భాగంగా ఘాట్ రోడ్‌లో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతిలేదని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను సవరించాలని సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కడప నుంచి రాయచోటి, జమ్మలమడుగు నుంచి ముద్దనూరు, ముద్దనూరు నుంచి పులివెందుల, మైదుకూరు నుంచి బ్రహ్మంగారిమఠం వరకు ఘాట్ రోడ్డు ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ రూట్‌లో వెళ్లే ఏ బస్సులోనూ మహిళలకు ఉచిత ప్రయాణం లేకపోవడం నిరాశకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలుగా చర్యలు చేపడుతున్నామని ప్రకటించి ఇపుడు నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో దస్తగిరిరెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పార్టీ అభ్యున్నతికి కృషి


ఇలియాస్‌తో కేక్ కట్ చేయిస్తున్న మేయర్ సురేష్ బాబు, అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ అభ్యున్నతికి కార్యకర్తలు కృషి చేయాలని మేయర్ కె.సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అన్నారు. వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్, కడప అసెంబ్లీ నార్త్‌జోన్ అధ్యక్షుడు బీహెచ్.ఇలియాస్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయనచే భారీ కేక్ కట్ చేయించి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్ఫ్‌లో ఎవరైనా సమస్యలో ఉంటే ముందుగా ఇలియాస్‌ను గుర్తు చేసుకుంటారన్నారు. తన పదవులకు న్యాయం చేస్తున్న ఇలియాస్ మరెన్నో పదవులు అలంకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌అక్రం, షాహుస్సేన్, షేక్ గఫార్, ఎన్నార్షైలు నాయిని మహేశ్వర్ రెడ్డి, మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఎ.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించాలి


సురేష్‌కు కేక్ తినిపిస్తున్న నాయకులు

కడప కార్పొరేషన్: మరిన్ని పదవులు పొంది.. పాక సురేష్ ప్రజలకు సేవలందించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అన్నారు. పాక సురేష్ జన్మదినం సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శుక్రవారం వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలస్వామిరెడ్డి, శ్రీరంజన్‌రెడ్డి, షఫీ, సీహెచ్.వినోద్, గురుప్రసాద్, పవర్ అల్తాఫ్ పాల్గొన్నారు.

అలరించిన నృత్యం


చిన్నారుల నృత్య ప్రదర్శన

కడప ఎడ్యుకేషన్/కడప కల్చరల్: శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని కడప ద్వారకా నగర్‌లోని మురళీ కృష్ణ ఆలయం ఆవరణలో బాల వికాస్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఆలయాలను విద్యుద్దీపాలు, మామిడి, అరటి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో వచ్చి భక్తి పాటలకు నాట్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామమునిరెడ్డి, మనోహర్‌రెడ్డి , మల్లికార్జునరెడ్డి, బాలవికాస్ పాఠశాల కరెస్పాండెంట్ సుబ్బారాయుడు, డైరెక్టర్ గంగయ్య, శ్రీ లక్ష్మి, పాల్గొన్నారు.

సాయిబాబా హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి


మను పాలిటెక్నిక్ కళాశాలలో...


పవన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయనాయకుల వేషధారణ


బీరం శ్రీధర్‌రెడ్డి స్కూల్‌లో చిన్నారుల నృత్యం


గుండె నిండా... మువ్వన్నెల జెండా

కడప నగరంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు, వివిధ పార్టీల కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, నాయకులు జెండాను ఆవిష్కరించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వైవీయూ, ఆర్‌ఎఫ్‌యూలలో వీసీలు జెండా వందనం చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చామకూరి మువ్వన్నెల జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు.

కడప ఎడ్యుకేషన్: మహాత్మాగాంధీ, భగత్ సింగ్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ లాంటి మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్య్ర ఫలం అని వైవీయూ కులసచివులు ఆచార్య పి.పద్మ అన్నారు. వైవీయూ ఆధ్వర్యంలోని కడప సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య టి.శ్రీనివాస్ జాతీయ జెండా ఎగురవేశారు. ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టి దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, సాంకేతిక, విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో అనేకమంది మేధావులు భారతీయులవడమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.పార్వతి, డా పి.సరిత, డా భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా.చింతకుంటశివారెడ్డి, ఎస్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఎందరో వీరుల త్యాగఫలం

కడప సెవెన్‌రోడ్స్: ఎందరో సమర యోధులు చేసిన త్యాగాల ఫలితంగానే స్వాతంత్య్రం సిద్ధించిందని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్‌లలో శుక్రవారం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్య్ర సమరంలో జిల్లాకు చెందిన మహనీయుల ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ హోంలో

కడప నగరంలోని రెవెన్యూ హోంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్ చంద్రశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, బద్రుజమ, శంకర్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలంతోనే భారతీయులకు స్వేచ్ఛ

కడప ఎడ్యుకేషన్: ఎందరో మహనీయుల త్యాగఫలంతోనే భారతీయులకు స్వేచ్ఛ లభించిందని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ విశ్వనాథకుమార్


జెడ్పీలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జెడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి

పేర్కొన్నారు. ఏఎఫ్‌యూలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో ప్రాణ త్యాగం చేశారని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగర శివారులోని ఊటుకూరు రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్యోద్యమ సందేశాన్ని ఉద్యోగులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.


పోస్టల్ కార్యాలయంలో.....

పోస్టల్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్య్రం కోసం చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, సుబ్బరాయుడు, మునాఫ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.....

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల కోసం కష్టపడుతూ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్‌పీర్, సిరాజుద్దీన్, సుశీల్, సంజయ్‌కాంత, తదితరులు పాల్గొన్నారు.


ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...


కలెక్టరేట్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

సిపిఐ కార్యాలయంలో...

దేశ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆయన ఎగుర వేశారు. అనంతరం గాలిచంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలను బలహీనపరచడం, తీవ్రమైన మత విభజనకు పదునుపెట్టడం, దళిత, ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం వంటివి చేస్తూ స్వాతంత్ర్యతను దెబ్బతీస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యస్.వెంకటశివ, నాగసుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, గంగాసురేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో...

నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా


రవాణా శాఖ కార్యాలయంలో...


సీపీ బ్రౌన్ పరిశోధన కేంద్రంలో జెండా ఎగురవేస్తున్న ఆచార్య పుత్తా పద్మ, తదితరులు

ఎగుర వేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌సీపీ ఆధ్వర్యంలో.....

నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం స్వాతంత్య్ర పోరాటంలో మహనీయుల సందేశాన్ని తెలియజేశారు.

ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే మనకీ స్వాతంత్రం

కడప ఎడ్యుకేషన్: ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే మనకీ స్వాతంత్య్రం అని.. ప్రతి ఒక్కరినీ రోజూ స్మరించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని విద్యా శాఖ కార్యాలయంలో జడ్పీ కార్యాలయంలో జిల్లాపరిషత్ చైర్మన్ రామగోవిందరెడ్డి, డీఈఓలో షేక్ షంషుద్దీన్, ఆర్ఐవో కార్యాలయంలో ఆర్ఐవో వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్రంలో కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి కార్యాలయంలో పశువైద్యాధికారి డాక్టర్ శారదమ్మ, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం కార్యాలయంలో డీసీఓ వెంకటసుబ్బయ్య జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

- నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జాన్ ఇర్విన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.


విద్యార్థికి బహుమతి అందిస్తున్న శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు


కేఎస్‌ఆర్‌ఎంలో జెండా ఎగురవేస్తున్న కందుల చంద్రఓబుల్‌రెడ్డి

- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ శివారెడ్డి, మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.
- నగరంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. పుష్పాల శ్రీనాథరెడ్డి, చలపతి, ప్రవీణ్, లక్ష్మణ్‌రావు, మునగ సతీష్, ఆదూరి శారదమ్మ తదితరులు పాల్గొన్నారు.
- ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలో ఈడీ పైడి చంద్రశేఖర్ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆర్ ఎం గోపాల్‌రెడ్డి, గజలక్ష్మి, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంతి, ధనలక్ష్మి, జనార్దన్ పాల్గొన్నారు.
- స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఏడీఈఎన్ రాధాకృష్ణయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవికుమార్, డాక్టర్ బి.శ్రీనివాసులు, అనిల్, రాజేష్, చిన్నబాబు, వెంకటేశ్వరరెడ్డి, వెంకట సుబ్బయ్య, కిరణ్, మస్తాన్, దీప, కుమార్ తదితరులుపాల్గొన్నారు.
- నగరంలోని కృపా కాలనీలోని న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీర్ అధ్యక్షుడు పాస్టర్ పి.మహేష్, శాంతమ్మ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. శ్రీరాములు, దూపంరాజు, రవితేజ, శాంతిరాజు, సుగుణమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

కడప రూరల్: కడప నగరంలోని కాంగ్రికేషనల్ టౌన్ చర్చిలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ ఎస్.మోహన్‌బాబు, చర్చి చైర్మన్ యు.సంజీవ రాయుడు, సెక్రటరీ జి.విజయుడు, ట్రెజరర్ సిహెచ్.నోవాబెన్నీ పాల్గొన్నారు.

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో డిప్యూటీ మేయర్లు ముంతాజ్ బేగం, నిత్యానందరెడ్డిలు జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కమిషనర్ మనోజ్‌రెడ్డి, కార్పొరేటర్లు అరీఫుల్లా బాషా, షఫీ, డివిజన్ ఇన్‌చార్జులు బసవరాజు, సుబ్బరాయుడు, పాకా సురేష్ కుమార్, బండి జయమ్మ, ఎస్. వాణి, అజ్మతుల్లా, షంషీర్, రాకేష్‌చంద్ర, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.


ఆర్‌ఎఫ్‌యూలో జెండా వందనం చేస్తున్న వీసీ విశ్వనాథకుమార్


రెవెన్యూ హోంలో జెండా ఎగుర వేస్తున్న జీవన్ చంద్రశేఖర్


ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో...



నాగార్జున మోడల్ స్కూల్‌లో చిన్నారుల వేషధారణ

ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ


క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్


కోర్టు ఆవరణంలో జెండా వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామిని

కడప అర్బన్: జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎస్.సుధాకర్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని జిల్లాకోర్టు ఆవరణంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి గరికపాటి దీనబాబు, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.శాంతి, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రమేష్‌కుమార్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, కె.ప్రత్యూషకుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఆసిఫా సుల్తానా, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి, కడప బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.
- స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.వి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.
- కడప నగర శివారులోని 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాల ఆవరణంలో ప్రిన్సిపల్ డాక్టర్ జమున, వైద్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- కడప నగరంలోని ఎర్రముక్కపల్లి సర్కిల్‌లో సైనిక స్థూపం వద్ద మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

జాతీయ జెండాకు అవమానం

కడప కార్పొరేషన్: కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకానికి అవమానం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ పతాకానికి కంటే ఏ జెండా కూడా ఎత్తులో ఉండకూడదు. కానీ టీడీపీ కార్యాలయంలో టీడీపీ జెండాలు ఎక్కువ ఎత్తులోనూ, జాతీయ జెండా తక్కువ ఎత్తులో ఏర్పాటు చేశారు. ఇది ఖచ్చితంగా జాతీయ జెండాను అవమానించడమేనని పలువురు అంటున్నారు.


తక్కువ ఎత్తులో పతాకం

● ప్రతిభకు పురస్కారం

జిల్లాలో ఉత్తమ సేవలందించిన వారికి కడప పోలీసు పరేడ్ మైదానంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్‌ఎండీ.ఫరూఖ్ ప్రశంసా పత్రాలు అందజేశారు. శుక్రవారం అందుకున్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


– సాక్షి ఫొటోగ్రాఫర్, కడప


డీఎస్‌డబ్ల్యూ ఏఆర్ హెచ్‌సీ బాలశేషయ్య


రిమ్స్ హెచ్‌సీ పీవీ సుబ్బయ్య


కమ్యూనికేషన్ హెచ్‌సీ అబ్దుల్ సత్తార్


ఎస్పీ ఆఫీస్ హెచ్‌సీ రామసుబ్బయ్య


డీసీఆర్‌బీ ఏఆర్ పీసీ నాగపెద్దిరాజు


బద్వేలు పీఎస్ పీసీ అమరేశ్వరరెడ్డి


జిల్లా నార్కోటిక్ సెల్ పీసీ కె.బాషా


ఆర్ఎస్ఐ ఎస్‌టీఎఫ్ పీసీ సి.కొండయ్య


ఎస్పీ ఆఫీసు పీసీ కేవీ.నారాయణ


కడప ట్రాఫిక్ పీసీ మనోహర్


డీసీఆర్‌బీ హెచ్‌జీ కిరణ్‌కుమార్


చిన్నచౌకు పీసీ సుబ్బయ్య


కడప రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌కుమార్


ఆర్అండ్‌బీ ఏఈఈ వెంకటరమణయ్య


ఆర్అండ్‌బీ టెక్నికల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి
లెవెన్త్ బెటాలియన్ ఆర్ఐ కేవీ రమణ
లెవెన్త్ బెటాలియన్ ఆర్ఎస్ఐ నగేష్‌కుమార్
ఏపీ స్పెషల్ పోలీసు హెచ్‌సీ రవిశంకర్
స్పెషల్ పోలీసు పీసీ వైజే సుబ్బారెడ్డి
స్పెషల్ పోలీసు పీసీ శివప్రసాద్